

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం,5 జూన్ 2025 | 8 పేజీలు


### రూ.37.69 కోట్లతో 139.8 కి.మీల

# రోడ్ల మరమ్మత్తులు

- వైసీపీ హయాంలో గజానికో గుంత,అడుగుకో మడుగు
- నాడు రోడ్లన్నీ అధ్వాన్నం..ప్రయాణం భయానకం
- ఐదేళ్ల గత ప్రభుత్వ పాలనలో చిధ్రమైన రహదారులు, సర్వం కోల్పోయిన ప్రజానీకం, హూనమైన ఒళ్లు
- కూటమి ప్రభుత్వంలో అందమైన రోడ్లు..సాఫీగా ప్రయాణం..
- ఎన్డీయే పాలనలో బాగుపడ్డరోడ్లు, భద్రంగా ప్రయాణాలు
- చురుగ్గా నిడదవోలు- నరసాపురం ఆర్అండ్బీ రహదారి పనులు.. మరిన్ని రోడ్లకు ప్రతిపాదనలు
- ఇంకా రోడ్లపై విషం గక్కుతున్న కొన్ని మాధ్యమాలు.. గత ఐదేళ్ల పాలనను గుర్తు తెచ్చుకోవాలని మంత్రి దుర్గేష్ హితవు



**పెరవలి,మేజర్‌న్యూస్ :** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిడదవోలు నియోజకవర్గంలో అడుగడుగునా గుంతలు, క్షణక్షణం భయంతో బెంబేలెత్తిన వాహనదారులకుభరోసానిస్తూ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ చొరవతో నియోజకవర్గంలో రూ. 37.69 కోట్లతో 139.8కి.మీల రహదారుల మరమ్మత్తులు జరిగాయి. ఈవిషయాన్ని మంత్రి దుర్గేష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గంలో 26.5కి.మీల నిడదవోలు- నరసాపురం ఆర్అండ్బీ రహదారి మరమ్మత్తు పనులు జరుగుతున్నాయని, అక్కడక్కడా గుంతల పూడ్చివేత కార్యక్రమం ఇంకా కొనసాగుతోందని ఈ క్రమంలో కొందరు పనిగట్టుకొని వివిధ మాధ్యమాల ద్వారా పాత ఫోటోలతో రోడ్లపై దుష్ప్రచారం చేస్తూ ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇవ్వడం సరికాదన్నారు.అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే నియోజకవర్గంలో పెరవలి-కానూరు రహదారికి సహా పలు రహదారులకు ప్రతిపాదనలు సైతం పంపించడం జరిగిందన్నారు.. నెలాఖరుకిఒక్కొక్కటిగా నిర్మాణంపూర్తి చేసుకుంటుం దని స్పష్టం చేశారు. ఇప్పటికే పెరవలి నుండి ఉసులుమర్రు వరకు గోతులు పూడ్చామని, కానూరు - ఉసులుమర్రు, కానూరు - కలపర్రు మధ్య పనులు జరుగుతున్నాయని తెలిపారు.ప్రధానంగా టెండర్లు పూర్తి కాని కారణంగా 5 రహదారులు ప్రతిపాదన దశలో ఉన్నాయని, 4 రహదారుల పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి దుర్గేష్ వివరించారు. మంత్రి ఆదేశాలతో పలు రోడ్లకు నిధులు మంజూరు కాగా వాటితో గుంతల పూడ్చివేత

- తరువాయి 2లో..

## కార్పొరేట్ సామాజిక బాధ్యత అభినందనీయం

-ప్రభుత్వ ఆసుపత్రికి పేపర్ మిల్లు ఆధ్వర్యంలో వైద్య పరికరాలు అందచేత -ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్సకు వచ్చే ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించడం జరుగుతోందని, అందు కోసం సేవా భావంతో ఆంధ్ర పేపర్ మిల్స్ వారి సౌజన్యంతో సిఎస్ఆర్ ఫండింగ్ ఆత్యాధునిక వైద్య యంత్ర పరికరాలు అందచేయడం జరిగిందనీ రాజమండ్రి సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు)పేర్కొన్నారు. బుధవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు ఆంధ్రపేపర్‌మిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ముఖేష్ జైన్,శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యపరికరాలుఅందజేయటం జరిగింది. ఈసందర్భంగా శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాసు మాట్లాడుతూ ఈరోజు న్యూరాలజీ, ఆంకాలజీ, గైనకాలజీ విభాగాలకు సంబంధించి వైద్య పరీక్షలు చేసేందుకు ఉపకరించే వైద్య పరికరాలు సామాజిక బాధ్యత కింద ఆంధ్ర పేపర్ మిల్ వారు అందజేయడం

- తరువాయి 2లో..

## గృహ నిర్మాణ పురోగతి బాధ్యత ప్రత్యేక అధికారులదే ..



- -జిల్లాలో పురోగతిలో చివరి స్థానంలో నిలిచిన ఇద్దరు ఇంజనీరింగ్ అసిస్టెంట్‌పై చర్యలకి సిఫార్సు చెయ్యండి
- అదనపు ఆర్థిక సహాయం విడుదల చేసిన ఇళ్ల స్టేజి కన్వర్షన్‌పై దృష్టి పెట్టాలి ఇంటి నిర్మాణం ప్రభుత్వం నిర్దేశించిన అత్యంత ప్రాధాన్యత కార్యక్రమం -జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** గృహ నిర్మాణ పనులు పురోగతిపై ప్రతి వారం సమీక్ష చేస్తున్నా, స్టేజి కన్వర్షన్ విధానంలో నిర్లిప్తత చూపడం విషయంలో ఉపేక్షించే ప్రసక్తి లేదని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో డివిజన్,మండల స్థాయి,ప్రత్యేక అధికారులతో గృహ నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించారు.

- తరువాయి 2లో..

## బాల కార్మికులను పాఠశాలల్లో చేర్పించేందుకు స్పెషల్ డ్రైవ్

### - అధికారులకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశం



**అమలాపురం,మేజర్‌న్యూస్ :**బాలకార్మికులను గుర్తించివారు పాఠశాలల్లో చేరేలా ప్రోత్సహించడానికి నెలరోజులు పాటు బాల కార్మికుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ.నిషాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు సంక్షేమ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించి, ప్రత్యేక డ్రైవ్ నిర్వహణ,భవన ప్రణాళిక ఆమోదం జారీ చేసే సమయంలో బిల్డర్ల నుండి వసూలు చేయబడిన లేబర్ సెస్ (1%) వసూలు, భవనాలు, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి కార్మిక శాఖకు జమ చేయడానికి మున్సిపల్ కమిషనర్లు మరియు డిపిఓలకు సూచనలు, బాండెడ్ లేబర్ - బాండెడ్ లేబర్ సమస్యలు దృష్టికి వచ్చినప్పుడు అవసరమైన చర్యలు,ఈ-శ్రమ్ లక్ష్యాల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ-శ్రమ్ పోర్టల్లో వివరాలు నమోదు చేసుకొని కేంద్రరాష్ట్ర ఆరోగ్య సంక్షేమ, ఆర్థిక ప్రయోజనాల లబ్దిని పొందాలన్నారు. సంఘటిత,

- తరువాయి 2లో..

## ఆక్రమణలు తొలగింపు ప్రక్రియ ఆగదు

### – జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని ఏజెన్సీ గిరిజన మండలాల్లో ప్రధాన రహదారులకు ఇరువైపులా ఆక్రమణలు తొలగింపు ప్రక్రియ ఆగలేదని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ స్పష్టంచేశారు.స్థానిక జిల్లాకలెక్టర్‌క్యాంపు కార్యాలయం లో బుధవారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడారు. రంపచోడవరంలో ప్రధాన రహదారి, కాంప్లెక్సు రహదారిలో ఆక్రమణలు తొలగింపు కార్యక్రమం నిలిపివేసినట్టు వదంతులు వ్యాపించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వివరణ ఇచ్చారు. ప్రజలు, వ్యాపారులు ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలిగించుకుంటామని చెప్పడంతో కొంత సడలింపు మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. ప్రధాన రహదారులకు ఇరువైపులా ఆక్రమణలకు ఇచ్చిన మార్కింగ్ ప్రకారం తొలగించిన తర్వాత, మరలా కొలతలు వేసి, ఆక్రమణలు ఇంకా ఉన్నట్టు తెలితే, వాటిని

- తరువాయి 2లో..

# రూ.37.69 కోట్లతో 139.8 కి.మీల రోడ్ల మరమ్మత్తులు

మొదటిపేజి తరువాయి

కార్యక్రమం శరవేగంగా చేస్తున్నామని అధికారులు సైతం చెబుతున్నారు. రహదారులు అభివృద్ధికి చిహ్నాలు అని విశ్వసించామని ఈక్రమంలో ఇప్పటికే నియోజకవర్గంలో రూ.52.09కోట్ల అంచనావ్యయంతో ఆర్‌అండ్‌బీ రోడ్లకు మరమ్మత్తులు, నిర్మాణాలు చేపట్టగా రూ.37.69 కోట్లతో 139.8 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయని మంత్రి దుర్గేష్‌పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రూ.2.89 కోట్లతో 88.7కి.మీల మేర రహదారులపై మరమ్మత్తుల్లో భాగంగా గుంతలు పూడ్చివేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా 14.9 కి.మీల మేర రాష్ట్ర రహదారికి సంబంధించి రూ.7.20 కోట్లు మంజూరుకాగా ఆ పనులు జరుగుతున్నాయన్నారు. నాబార్డు క్రింద 12.5 కి.మీలకి రూ.5.1 కోట్లు మంజూరుకాగా ఆ పనులు దాదాపు పూర్తికావచ్చాయన్నారు. ఎక్కువగా దెబ్బతిన్న రోడ్లను అందంగా మల్చేందుకు రూ. 6.40 కోట్లతో 23 కి.మీల మేర పనులు చేపట్టామని అందులో రూ. 3.90 కోట్ల విలువైన రోడ్లు పూర్తయ్యాయని, ఇంకా 1.80 కోట్ల విలువైన సీసీ రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు.ఇవి గాక రూ.24.27 కోట్లతో మొత్తం 34.93 కి.మీల పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని అందులో భాగంగా రూ.10.82 కోట్ల ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా 20.19 కి.మీలు, ఆంధ్రప్రదేశ్ రూరల్ రోడ్డు ప్రాజెక్టు (ఏపీఆర్ఆర్ పీ) ద్వారా రూ.9.28 కోట్లతో 8.12 కి.మీలు, ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన (పీఎంజీఎస్ వై) ద్వారా రూ.4.17 కోట్లతో 6.62 కి.మీల రహదారులు పూర్తి చేశామని స్పష్టం చేశారు. ఈ క్రమంలో నిడదవోలు రూరల్, ఉండ్రాజవరం, పెరవలి మండలాల్లోని దాదాపు 40 గ్రామాల్లో స్వయంగా పర్యటించామని, పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శంకుస్థాపన చేసిన 50 అభివృద్ధి పనుల్లో చాలా వరకు పూర్తయ్యాయని, మిగిలిన పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. నిడదవోలు పట్టణంలో ఆర్వోబీకి రూ.95 కోట్లు మంజూరు కాగా అందులో రూ.40 కోట్లతో 50 శాతం పనులు పూర్తి చేశామని, మిగిలిన పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

సకాలంలో మరమ్మత్తులు, పునరుద్ధరణ చేయకపోవడం వల్ల గత వైసీపీ ప్రభుత్వంలో రోడ్లన్నీ అధ్వాన్నంగా ఉండి నరకప్రాయంగా మారిన నేపథ్యంలో, వ్యవస్థలన్నీ అస్తవ్యస్తంగా ఉన్న తరుణంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రోడ్లన్నీ అందంగా వేశామని ప్రయాణీకుల రాకపోకలకు మార్గం సుగమం చేశామన్నారు. గుంతలమయమైన రోడ్లలో నడుం విరగ్గొట్టుకుంటూ కదుపుల ప్రయాణాలతో, ప్రాణ సంకటంగా మారిన పరిస్థితిని అర్థం చేసుకొని వాహనదారులు పడిన కష్టాలకు చెక్ పెట్టామని, ఇప్పటికే చాలా చోట్ల తాత్కాలిక మరమ్మత్తులు చేశామన్నారు. తట్టెడు మట్టి కూడా వేయని దుస్థితి నుండి తళతళలాడే రోడ్లను వేస్తున్నామన్నారు. వైసీపీ విధ్వంసక పాలనలో నిలిచిపోయిన ఎన్నో అభివృద్ధి పనులకు మళ్లీ మోక్షం కల్పించామని, జగన్ ఏలుబడిలో ఆగిన ఎన్నో పనులు ఇప్పుడు పట్టాలపైకి తెచ్చామన్నారు..అర్థాంతరంగా ఆగిపోయిన రహదారులను, అసంపూర్తిగా వదిలేసిన కాలువలు, వంతెన నిర్మాణాలను పూర్తి చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో రోడ్ల రూపురేఖలు మారాయని, ఇంకా మారుతాయని తెలిపారు. ఐదేళ్లలో గత ప్రభుత్వం వేయలేని రోడ్లను ఏడాది కాలంలో వేసి చూపించామని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. నింగిలో ప్రయాణించే నాటి సీఎంకు నేల కష్టాలేం తెలుస్తాయని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ఆరోపించారు.

# కార్పొరేట్ సామాజిక బాధ్యత అభినందనీయం

మొదటిపేజి తరువాయి

జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి పేదవాడి అభ్యున్నతికి, రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్నామని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే ఏపీ పేపర్ మిల్స్ వారి నుండి 70లక్షల రూపాయల సిఎస్ఆర్ కింద నిధులు సేకరించడం జరిగిందన్నారు.ఇటువంటి ఘటనలు తమ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు.

గత ప్రభుత్వం కాలంలో కోటి 60 లక్షల రూపాయలు నిధులు సేకరించిందని,అయినప్పటికీ ఆశించిన రీతిలో ఆసుపత్రి అభివృద్ధి జరగలేదని ఆదిరెడ్డి శ్రీనివాసు అన్నారు.కూటమి ప్రభుత్వ ఏర్పడిన సంవత్సరకాలంలోనే రాజమహేంద్ర వరం నియోజకవర్గానికి సి ఎస్ ఆర్ ఫండింగ్ కింద మూడు కోట్ల85లక్షల రూపాయలు సేకరించా మన్నారు.ఓఎన్జిసి, కేజీ పీజీ బేసిన్ వారితో సంప్రదించి మరింతగా సిఎస్ఆర్ ఫండింగ్ సేకరించి మరింత అభివృద్ధి పనులు చేపట్టడానికి కృషి చేయటం జరుగుతుందన్నారు. సిఎస్ఆర్ నిధులతో చిలకలూరి చెరువు పార్క్ అభివృద్ధి కొరకు 15 లక్షల రూపాయలతో అభివృద్ధిపనులుచేపట్టనున్నట్లుఆయన తెలిపారు .ఆంధ్రా పేపర్ మిల్లు సిఎస్ఆర్ కింద అందచేసిన రూ.68,56,829లో వివిధవైద్య పరికరాలు అందచెయ్యడం జరిగిందనిప్రభుత్వ సాధారణ ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాఎమ్.లక్ష్మీ సూర్య ప్రభ తెలిపారు. రూ.33,40,113లతో సర్జికల్ ఆంకాలజీ, మెడికల్ ఆంకాలజీ&న్యూరో సర్జరీ కోసం పరికరాలు, రూ.29,01,276 లతో న్యూరాలజీ విభాగానికి పరికరాలు, రూ.2,90,640 లతో మెడికల్ ఆంకాలజీ కోసం పరికరాలు, రూ.3,24,800 లతో సర్జికల్ ఆంకాలజీ కోసం పరికరాలు (బైపోలార్ కాటరీ (ప్రోబ్) ఆసుపత్రికి అందచేసి నట్లు తెలియ చేశారు.కార్యక్రమం లో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా ఎమ్ లక్ష్మీ సూర్య ప్రభ, ఆంధ్రా పేపర్ మిల్లు ఎక్స్యూటివ్ డైరెక్టర్ ముఖేష్ జైన్, పేపర్ మిల్లు ప్రతినిధులుశుక్లా,తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణ పురోగతి బాధ్యత ప్రత్యేక అధికారులదే ..

మొదటిపేజి తరువాయి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, ఇళ్ళులేని ప్రతి ఒక్కరూ స్వంత ఇంటి నిర్మాణం కోసం అదనపు ఆర్థిక సహాయం విడుదల చేసే క్రమంలో ఆయాలబ్ధిదారులు ఇంటినిర్మాణం చేపట్టేందుకు ముందుకు రావడం పై నిర్ధారణ చేయాలన్నారు. ఆ మేరకు మాత్రమే గతంలో అదనపు ఆర్థిక సహాయం విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రెండుదశల్లో నిర్ధారణ చేసుకుని అదనపు సహాయం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం పెండింగ్ ఇళ్ళ నిర్మాణం వచ్చే వారం పురోగతి పై సమీక్షించాలని, ప్రతిరోజు ఉదయం ముందు రోజు క్షేత్ర స్థాయిలో పరిశీలన చెందిన లబ్ధిదారుని వారిగా నివేదిక అందచేయాలని ఆదేశించారు. జిల్లాలో 3,362 మందికి ఇంటి నిర్మాణం కోసం అదనపు ఆర్థిక సహాయం అందచేశామని కలెక్టర్ ప్రశాంతి తెలిపారు.వాటిలో 1165 ఇళ్ళ నిర్మాణం చేపట్టి, 912 మంది ఇళ్ల నిర్మాణం పూర్తి చెయ్యడం జరిగిందన్నారు. ఇంకా 2,222 గృహాలు పై స్టేజి కన్వర్షన్ విధానంలో దృష్టి సారించాలన్నారు. ఇంటి నిర్మాణం పురోగతిలో జిల్లా స్థాయి చివరి స్థాయిలో ఉన్న ఇద్దరు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సస్పెన్షన్‌కి సిఫార్సు చెయ్యాలని హౌసింగ్ పిడి నీ ఆదేశించారు. జిల్లాలో 10,794 లక్ష్యం నిర్దేశించగా వాటిలో 5,957 ఇళ్లను (55.18%) పూర్తి చెయ్యడం జరిగిందన్నారు. జిల్లాలో 403 రూఫ్ కంప్లీట్ స్థాయిలో, 1255 రూఫ్ స్థాయిలో, 2203 లింటల్ స్థాయిలో, 5698 బేస్మెంట్ స్థాయిలో ఉన్నాయన్నారు. అదనపు ఆర్థిక సహాయం విడుదల చేసిన లబ్ధిదారులు తమ గృహాలను చేపట్టి పూర్తి చేయాలని తెలియచేశారు. ముందస్తుగా వారి నుంచి స్వీయ ధృవీకరణ తీసుకున్న తర్వాత మాత్రమే ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు. మైగ్రేషన్ లేదా ఇంటి నిర్మాణం కోసం ఆసక్తి కలిగి లేరనే సమాధానం సరి కాదన్నారు. అనపర్తి, కొవ్వూరు, సీతానగరం మండలం పరిధిలో పురోగతి జిల్లాలో దిగువ స్థాయిలో ఉండడం పై కారణాలు వివరించి, వాటిని అధిగమించే కార్యాచరణ అందచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. గృహ నిర్మాణ పనులకు సంబంధించి గత మూడు నెలలుగా పురోగతి లేకపోవడం పై ప్రత్యేక అధికారి, మండల అభివృద్ధి అధికారి వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలియ చేశారు. లబ్ధిదారులతో మండల స్థాయి అధికారులు, ప్రత్యేక అధికారులు వ్యక్తిగతంగా సంప్రదిస్తే తప్పక ఫలితాలు సాధించడం సాధ్యం అవుతుందని పేర్కొన్నారు.

టేబుల్ వర్క్ కాదు క్షేత్ర స్థాయిలో పర్యటించి నేరుగా లబ్ధిదారులతో మాట్లాడాలి అని పేర్కొన్నారు. ఇంచార్జీ జిల్లా హౌసింగ్ అధికారి ఎస్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో 3362 మందికి అదనపు ఆర్థిక సహాయం క్షేత్ర స్థాయిలో సిఫార్సు చెయ్యడం ద్వార విడుదల చెయ్యడం జరిగిందన్నారు. అయితే లింటల్ లెవెల్701 , రూఫ్ లెవెల్ 464 , రూఫ్ కంప్లీట్ స్థాయిలో 49 ఉన్న యన్నారు. వాటిపై దృష్టి సారించాలని, రాష్ట్ర గృహ నిర్మాణ మంత్రి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సమీక్ష చేస్తూ, పనుల పురోగతిపై అసంతృప్తి వ్యక్తం చెయ్యడం జరిగిందని తెలిపారు. గత మూడు నెలలుగా ఒక్క ఇల్లు స్టేజి కన్వర్షన్ లేకపోగా 10 రోజుల్లో పూర్తి చేస్తామని ఎలా చెప్పగలుగుతున్నారు. కలెక్టర్ అటువంటి అధికారులు సిబ్బంది విషయంలో వ్యక్తిగత పనితీరు పై నివేదిక అందచేయాలని ఆదేశించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఇంచార్జీ హౌసింగ్ పిడి ఎస్ భాస్కర్ రెడ్డి, సిపివో జేడీ ఎల్ అప్పల కొండ, పిడి డీఆర్డిఏ ఎన్ వివిఎస్ మూర్తి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె ఎన్ జ్యోతి, డీఎల్డివోలు పి వీణాదేవి, ఏ శ్రీవా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికులను పాఠశాలల్లో చేర్పించేందుకు స్పెషల్ డ్రైవ్

మొదటిపేజి తరువాయి

అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్లో నమోదు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర-2047 దార్శనిక ప్రణాళికకు అనుగుణంగా దశలవారీగా లక్ష్యాలను చేరుకునే విధంగా జిల్లా స్థాయి కమిటీలు కృషి చేయాలన్నారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి, వాటికోసం దరఖాస్తు చేసుకోవడంలోనూ తోడ్పాటు అందించాలన్నారు కార్మికశాఖలు, సంఘటిత, అసంఘటిత రంగాలలోని కార్మికులతో పాటు ఓలా, స్విగ్గి, జోమోటో వంటి ఆన్లైన్ ప్లాట్ ఫాం కార్మికులు, గిగ్ కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్లో నమోదు చేసుకోవాలన్నారు. అసంఘటిత రంగాల కార్మికులకు సామాజిక భద్రతకు, ప్రభుత్వ పథకాలను చేరువ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ-శ్రమ్ పోర్టల్ను ప్రవేశపెట్టిందన్నారు. కార్మికులు పోర్టల్లో నమోదు చేసుకోవడం ద్వారా ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. తద్వారా ప్రభుత్వాలు కార్మికులకు కల్పిస్తున్న ఆరోగ్య, సంక్షేమ, ఆర్థిక ఎక్స్ గ్రేషియా ప్రయోజనాలను పొందేందుకు అవ కాశం ఉంటుందన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా నేరుగా కార్మికుల ఇళ్ల వద్దనే వివరాలు నమోదుకు చర్యలుచేపట్టిందన్నారు. వందశాతం వివరాల నమోదు లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా నమోదుకు అవకాశం ఉందన్నారు. భవన నిర్మాణ కార్మికులు ఈ యాప్‌లో అడిగిన వివరాలు అందిస్తే ఆటోమేటిక్‌గా గుర్తింపు కార్డు జారీ అవుతుందన్నారు. కోనసీమ జిల్లాకు 8 లక్షల కార్మికులను ఈ శ్రమ నమోదు లక్ష్యంగా నిర్దేశించగా ఇప్పటివరకు 2.8 లక్షల ఈ-శ్రమ్ రిజిస్ట్రేషన్లు మాత్రమే జరిగాయని ఈ శ్రమ జిల్లా స్థాయి కమిటీ సభ్యులు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ-శ్రమ పోర్టల్, ఇతర కమి టీలలో అన్ని రకాల అసంఘటిత కార్మికుల కోసం సమగ్ర మైన, జాతీయ డేటా బేస్‌ను రూపొందించడానికి ప్రభుత్వంలోని కార్మిక మరియు ఉపాధి భారత మంత్రిత్వ శాఖ అభివృద్ధి చేసిన కార్మిక సంక్షేమ పథకాలను అమలు చేయడం ద్వారా వివిధ వర్గాల కార్మికుల సంక్షేమాన్ని కాంక్షించి బాల కార్మి కుల ఉపాధిని నిషేధించి వారు పునరావాసాన్ని పొందడంపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీలతో సమావేశం నిర్వహిస్తూ పురోగతిని సాధించాలన్నారు. యోగాంధ్ర లక్ష్యాలను సాధించేందుకు ప్రతి మండలం నుండి 40 వేల మంది పౌరులను నమోదు చేయాలని ఆదేశించారు. యోగాంధ్ర సభ్యులను నమోదు చేయడంలో జాప్యాలను ఉపేక్షించేది లేదని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తప్పనిసరిగా నిర్దేశిత లక్ష్యాలను నూటికి నూరు శాతం చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాజకుమారి, కార్మిక శాఖ సహాయ కమిషనర్ టీ.నాగలక్ష్మి, డ్వామా పిడి ఎస్.మధుసూదన్, డిఆర్డిఏ పిడి గాంధీ, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పీ.కే.పీ. ప్రసాద్, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత పి జ్యోతిలక్ష్మి దేవి, డిపిఓ శాంత లక్ష్మి, సిడిపిఓ శాంత కుమారి, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఈవోపీఆర్డీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలు తొలగింపు ప్రక్రియ ఆగదు

మొదటిపేజి తరువాయి

తొలగించడానికి అధికారులు చర్యలు చేపడతారని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. అలాగే ఆక్రమణ స్థలాల్లో ఉన్న ప్రభుత్వ కట్టడాలను నిబంధనలు ప్రకారం తొలగించడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు మేరకు 8 వారాల్లో ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు తొలగించాల్సి ఉందన్నారు.ఏఎస్ఆర్ జిల్లా పరిధిలోని అన్ని గిరిజన మండలాల్లో ఆక్రమణలు తొలగింపుకార్యక్రమం దశలవారీగా కొనసాగుతుంద న్నారు. ఆక్రమణలు తొలగింపు ప్రాంతాల్లో నిర్వాసితులైన గిరిజనులకు మాత్రమే ప్రత్యామ్నాయంగా సహాయం చేయాలని ఐటీడీఏ పీవో కు కలెక్టర్ దినేష్ కుమార్ సూచించారు. రంపచోడవరం మెయిన్ రోడ్డు లో నిరుపయోగంగా ఉన్న ఐటీడీఏ పార్క్ చిరు వ్యాపారులు ఉపాధికి ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు కలెక్టర్ క్యాంపు ఆఫీసులో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను కలిసి ఆక్రమణలు తొలగింపు వ్యవహారంతో పాటు ఏజెన్సీ ప్రాంతంలోని పలు సమస్యలపై మాట్లాడారు.

# ఇసుక త్రవ్వకాలు నిషేధ సమయంలో అనుమతులు ఇవ్వరాదు




-అక్రమ కార్యకలాపాలపై పర్యవేక్షణ పెంచాలి
-సీజ్ చేసిన ఇసుకను గృహ నిర్మాణ పనులకు వినియోగించాలి
-ప్రత్యేక బృందాలు ద్వారా తనిఖీలు నిర్వహించాలి
-ఎస్పీ ఆధ్వర్యంలో నియమించిన బృందాలతో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి
-క్షేత్ర స్థాయిలో ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టడం జరుగుతుంది
-ఏజెన్సీస్ ప్రతినిధులతో జాయింట్ కలెక్టర్, డిఎల్ఎస్ఎ సభ్యులు సమావేశం -కలెక్టర్ పి.ప్రశాంతి

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్** : జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఇసుక త్రవ్వకాల సమయంలో నిషేధిత ప్రాంతాల్లో, నిషేధిత కాలంలో ఎటువంటి కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షణ వ్యవస్థ ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో బుధవారం జిల్లా స్థాయి డి ఎల్ ఎస్ ఎ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జూన్ 1 వ తేదీ నుంచి సెమీ మెకానైజ్ ఇసుక రీచ్ లు వద్ద ఇసుక త్రవ్వకాలు జరపరాదనీస్పష్టమైన ఆదేశాలుజారీచేయడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిషేధ సమయంలో ఇసుక త్రవ్వకాలు జరిపితే సంబంధించి వ్యక్తుల పై కేసులు నమోదు చెయ్యడం, ఆ సందర్భాల్లో సీజ్ చేసిన వాహనాలు నుంచి అపరాధ రుసుము వసూలు చెయ్యడం తో పాటు ఇసుకను స్టాక్ పాయింట్ వద్ద డంప్ చేసి ప్రభుత్వ నిర్మాణ, హౌసింగ్ పనులు నిమిత్తం వినియోగించి, ఆ మేరకు చర్య అనంతర నివేదిక అందచేయాలని పేర్కొన్నారు. ఆకస్మిక తనిఖీ, దాడులు నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలోనీ విజిలెన్స్ బృందం సభ్యులతో దాడులు తనిఖీలు నిర్వహించాల్సి ఉందన్నారు. నిబంధనలు ఉల్లంఘన చేస్తున్నట్లు గుర్తించిన ప్రాంతాల్లో సమన్వయ శాఖల అధికారులతో ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. ఎన్ జీ టి మార్గదర్శకాలు ఖచ్చితంగా అమలు చేయడంలో ఎటువంటి మీమాంస కు తావులేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సీజ్ చేసిన ఇసుక ఎక్కడ డంప్ చేశారో కలెక్టర్ వివరాలు అడిగి తెలుసు కున్నారు. అక్రమ రవాణా త్రవ్వకాలు చెందిన 19 కేసులు నమోదు చేసినట్లు, వాటిలో 10 వాటిపై మాత్రమే ఎఫ్ ఐ ఆర్ చెయ్యగా, మిగిలిన వాటికి చెందిన కేసులు నమోదు కాకపోవడం పై వివరణ ఇవ్వాలని పేర్కొన్నారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ద్వారా సీజ్ చేసిన వాహనాలు నుంచి లభ్యమైన ఇసుక ఆయా డివిజన్ పరిధిలో స్టాక్ పాయింట్లు వద్ద డంప్ చేయాలన్నారు. అక్రమ ఇసుక రవాణా కోసం వినియోగించిన 123 వాహన చోదకులు నుంచి 48 లక్షలు అపరాధ రుసుము వసూలు చెయ్యడం జరిగిందని అధికారులు వివరించారు.. గత వారం రోజుల్లో ఆరు వాహనాలు సీజ్ చేశామన్నారు. రెవెన్యూ , పోలీసు ఆధ్వర్యంలోనే కాకుండా ఇరిగేషన్ ,మైన్స్ , రవాణా శాఖలు కూడా వారి వారి పరిధిలో తనిఖీలు నిర్వహించి,కేసుకు నమోదు చెయ్యాల్సి ఉంటుందన్నారు.వాటికి సంబంధించి సమగ్ర నివేదికను అందచేయాలని పేర్కొన్నారు. వర్షాకాలం దృష్ట్యా అవసరమైన 9 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక స్టాక్ పాయింట్లు వద్ద డంప్ చెయ్యడం జరిగిందని తెలిపారు.

జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, ఇసుక రీచ్ నిర్వహణ, నిషేధ సమయంలో డిసిల్టేషన్ అనుమతులు, సెమీ మెకానైజ్డ్ ఇసుక రీచ్ లు వద్ద కార్యకలాపాల్లో ఎటువంటి త్రవ్వకాలు లేకుండా ఏజెన్సీస్ జవాబుదారీతనం కలిగి ఉండాలనీ స్పష్టం చేశారు. అందులో భాగంగానే సంబంధిత ఏజెన్సీస్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి సూచనలు చెయ్యడం జరిగిందని తెలిపారు. నిబంధనలు పాటించకుండా ఇసుక త్రవ్వకాలు, రవాణా, అధిక లోడు వంటి వాటి విషయంలో కఠినంగా ఉంటామని వారికి వివరించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, జిల్లా మైన్స్ అధికారి డి ఫణి భూషణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జెకె సిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో 100 బెడ్ షీట్లు, కవర్లు దిండు కవర్లు అందజేత




**చింతూరు, మేజర్ న్యూస్** : చింతూరు ఆరోగ్య సామాజిక కేంద్రంలో బుధవారం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగుల బెడ్ లకు 100 బెడ్ షీట్లు కవర్లు100 పిల్లోకవర్లను ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ ఆసుపత్రి సూపరిండెంట్ కోటిరెడ్డికి అందజేయడం జరిగింది. రోగులకు బెడ్ షీట్లు పిల్లో కవర్స్ అందుబాటులో సరిపడా లేవని గతంలో జమాల్ ఖాన్‌కు కోటిరెడ్డి విన్నవించగా జమాల్ ఖాన్ సానుకూలంగా స్పందించి 100 బెడ్ షీట్ కవర్లు 100 పిల్లో కవర్లు తమ ట్రస్ట్ లోగో తో చేయించి అందజేయడం జరిగింది. గతంలో ఆసుపత్రి ఆవరణలో ట్రస్ట్ ద్వారా లక్షా 50 వేల రూపాయల వ్యయంతో త్రాగునీటి బోరును అడిగిన వెంటనే వేయించడం జరిగింది. అడిగిన వెంటనే స్పందించి ఆసుపత్రికి ఉపయోగపడేవాటిని అందజేయడం పట్ల సూపరిండెంట్ కోటిరెడ్డి ఆసుపత్రి సిబ్బంది జమాల్ ఖాన్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి స్టాప్ నర్స్ జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు ఎండి జావెద్, ఎస్‌కే రసూల్, మండల నాయకులు ఎండి జహంగీర్, మార్కెట్ కమిటీ సభ్యులు పి.సాల్మన్ రాజు పాల్గొన్నారు.

## కండిషనల్ అంగన్వాడిలను రెగ్యులర్ చేయాలి

- రాష్ట్ర అధ్యక్షురాలు బేబిరాణి
- హైకోర్టును తప్పుదోవ పట్టించిన అధికారులపై చర్యలకై డిమాండ్



**కాకినాడ, మేజర్ న్యూస్** : 2013 ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 229 మంది అంగన్వాడీ లను కండిషనల్ అపాయింట్మెంట్ మీద రిక్రూట్ చేసిన వారందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ షాన్ మోహన్ గారికి వినతిపత్రాన్ని అందించగా, ఆయన స్పందిస్తూ ప్రస్తుతం ఎవర్ని తొలగించే ఉద్దేశం లేదని చెప్పారన్నారు.ఈ సందర్భంగా అంగన్వాడీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబీరాణి, సిఐటియు జిల్లా కోశాధికారి మలకా రమణ మాట్లాడుతూ 2013 జనవరి నెలలో అంగన్వాడీ పోస్టులను భర్తీ చేయడంలో జిల్లా అధికారులు ప్రదర్శించిన అత్యుత్సాహం వల్ల నేటికీ 229 మంది అంగన్వాడీలు అభద్రతాభావంలో జీవిస్తున్నారని విమర్శించారు. ఉద్యోగంలోకి తీసుకునే ముందు కండిషనల్ అపాయింట్మెంట్ అని చెప్పకుండా పోస్టులు భర్తీ చేసి, ఇప్పుడు రోస్టర్ క్యాండిట్లు వచ్చారని 13 ఏళ్లుగా పనిచేస్తున్న ఒంటరి మహిళలైన కండిషనల్ అంగన్వాడీలను తొలగించడం అన్యాయమన్నారు. రెగ్యులర్ చేయాలని సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసిన సందర్భంగా 2020లో అప్పటి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత ఆదేశాల మేరకు కండిషనల్ అపాయింట్మెంట్ వారందరినీ కొనసాగించాలని ఇచ్చిన సర్కులర్ ను కాకినాడ జిల్లా అధికారులు ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర హైకోర్టుకు సబ్మిట్ చేయకుండా కోర్టును సైతం తప్పుదోవ పట్టించారని విమర్శించారు. తక్షణం అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రౌతులపూడి మండలం రామకృష్ణాపురం గ్రామంలో తొలగించిన అంగన్వాడీని తక్షణం దగ్గరలో నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మెడిశెట్టి వెంకట రమణ, ఎస్.రాజేశ్వరి, ప్రసన్న, నాగలక్ష్మి, సిహెచ్.రాజేశ్వరి కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లా, ఎ.ఎస్.ఆర్ జిల్లా కండిషనల్ అపాయింట్మెంట్ అంగన్వాడీలు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా పోలీసుల యోగాభ్యాసం



**కాకినాడ,మేజర్‌న్యూస్** : అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21వ తేదీని పురస్కరించుకుని, కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఆదేశాల మేరకు, కాకినాడ జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఆర్మడ్ రిజర్వు పోలీసులు సామూహిక యోగా అభ్యాసాన్ని నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మే 21 నుండి జూన్ 21 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "యోగాంధ్ర" వేడుకలలో భాగంగా ఈ కార్యక్రమం జరుగుతుందని, యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, మానసిక ప్రశాంతత, ఒత్తిడి నియంత్రణకు ఎంతగానో ఉపయోగపడుతుందని కాకినాడ జిల్లా ఎస్పీ తెలిపారు. నిత్యం ఒత్తిడికి లోనయ్యే పోలీసు సిబ్బందికి యోగా ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. యోగా సాధన వలన ఒత్తిడి, ఆందోళనల నుండి ఉపశమనం కలిగించి, ప్రతి ఒక్కరూ మానసికంగా, భౌతికంగా దృఢత్వం కలిగి ఉండటానికి సహాయపడుతుందని ఆయన నొక్కి చెప్పారు. ప్రజలు మరియు యువత ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎఆర్ ఎస్.శ్రీనివాసరావు, డిఎస్పీ ఎఆర్ శ్రీహరిబాబు, అడ్మిన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ మూర్తి, ఎఆర్, ఎస్‌పిఎఫ్ సిబ్బంది, క్యూఆర్‌టి బృందాలు, హోంగార్డులు పాల్గొన్నారు.

# బాలు లేని లోటు తీరనిది

– జయంతి సభలో నివాళులు



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్** : రాకా, గోదావరి కల్చరల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ధవళేశ్వరం పద్మశ్రీ ఘంటసాల విగ్రహం సమీపంలో శ్రీపతి పండితారాధ్యుల బాల సుబ్రహ్మణ్యం 79 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి, అధ్యక్షులు జీ. వీ.రమణ మాట్లాడుతూ బాలు గారితో సాంగత్యం మరుపురానిది, నెల్లూరు లో పుట్టినా ప్రపంచ దేశాల్లో కీర్తి గడించి తెలుగు వారి ఔనత్యానికి ప్రతీక గా నిలిచారన్నారు, కార్యాధ్యక్షులు యర్రమోతు ధర్మరాజు మాట్లాడుతూ బాలు ని భారతరత్న తో బాలు ని కేంద్రం సత్కరించాలని సూచించారు, ఉపాధ్యక్షులు గ్రంధి జగన్నాథం మాట్లాడుతూ పదహారు భాషల్లో ఏభై వేల పాటలు పాడిన ఏకైక గాయకుడు బాలు అని కొనియాడారు, కోశాధికారి సురపురెడ్డి తాతారావు మాట్లాడుతూ బాలు గారి ఇంట్లో గంటలు గంటలు గడిపిన మధుర క్షణాలను వివరించారు, మున్సిపల్ డి ఈ ఈ మధర్శా ఆలి, రాయుడు చంద్ర శేఖర్, బర్రె సుబ్రహ్మణ్యం, పుసులూరి శేష కుమార్,ముదెడ్ల రమేష్ బాలు సినీ రంగానికి, సమాజానికి చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో గాదిరాజు రామరాజు మడివేర్ల మహాలక్ష్మి, దాసరి సాయిబాబు, అశోక్ బాబు, యార్లగడ్డ చిట్టి బాబు, వర్రే రమేష్, యర్రా లక్ష్మణరావు, ఎన్. సతీష్. Y.K.స్వామి, N.పండు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనతోనే రాష్ట్రం సువర్ణమయం




- పేదల పాలిట మనసున్న మారాజు మా మంత్రి సుభాష్
- అసురుల పాలన అంతం చేసి సుపరిపాలనకు పట్టం కట్టిన రోజు జూన్ 4
- మతిభ్రమించి 'పిల్లి' పిల్ల కాకులు వాగుడు
- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మళ్లీ బుద్ధి చెబుతాం
- బహిరంగ సభలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం
- కూటమి ఏడాది పాలనపై రామచంద్రపురంలో అంబరాన్ని అంటిన సంబరాలు

**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని బలపరుస్తూ సంపూర్ణ విజయం అందించిన రోజు జూన్ 4. నవ్యాంధ్ర రాష్ట్రానికి జన రంజక, సుపరిపాలన అందించి ప్రభుత్వాన్ని బలపరిచిన రోజు. రాష్ట్రంలో రాక్షస పాలనను అంతమొందించిన రోజు. రాష్ట్ర ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చిన రోజు. గత ఏడాది జూన్ 4న సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ప్రకటించిన రోజు. రామచంద్రపురం నియోజవర్గానికి మనసున్న మారాజు వాసంశెట్టి సుభాష్ ను భారీ మెజార్టీతో గెలిపించిన రోజు. అంతటి విశేషమున్న ఈ పండుగను బుధవారం రామచంద్రపురం నియోజవర్గ కూటమి పార్టీ నాయకులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సంబరాలు చేసుకున్నారు. కేకు కోసి, మిఠాయిలు పంచి, బాణాసంచా కాల్చి ఒక పండుగ వాతావరణంలో సంబరాలు చేసుకున్నారు. కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో కూటమి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. రామచంద్రపురంలోని మంత్రి సుభాష్ కార్యాలయానికి చేరుకున్న తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు భారీ ర్యాలీగా మెయిన్ రోడ్డు మీదుగా రాజగోపాల్ సెంటర్‌కు చేరుకున్నారు. యువత పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ సందడి చేశారు. అనంతరం రాజగోపాల్ సెంటర్ లో జరిగిన బహిరంగ సభలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ గత ఐదేళ్లలో జరగని అభివృద్ధి కేవలం ఏడాదిలోనే జరగడం పట్ల వైసీపీ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. రామచంద్రపురం నియోజవర్గాన్ని ఏడాది కాలంలో రూ.125 కోట్లతో మంత్రి సుభాష్ అభివృద్ధి చేసి చూపించారన్నారు.ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక పిల్లి పిల్ల కాకులు అవినీతి, అక్రమాలు అంటూ ప్రేలాపనలు, ఆరోపణలు వాగుతున్నారన్నారు. దమ్ముంటే అవినీతిని నిరూపించాలని సవాల్ విసిరారు. ఒక్క కూటమి ప్రభుత్వమే ఈ రాష్ట్రాన్ని బాగు చేయగలదని నమ్మిన ప్రజలు 94 శాతం స్ట్రైక్ రేటుతో భారీ విజయం ఇచ్చారన్నారు. కూటమి ఇచ్చిన ఎలక్షన్ హామీలన్నీ ఏడాదిలోపే 70 శాతం పైగా అమలు చేసి చరిత్ర సృష్టించారన్నారు. సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న కూటమిపాలనపై మతి చలించి, పిచ్చివాగుడు మాట్లాడుతూ వెన్నుపోటు దినం అంటూ సిగ్గు లేకుండా ప్రవర్తిస్తున్నారన్నారు. ఐదేళ్లలో చేయలేని అభివృద్ధి పనులు, ఏడాదిలో చేసి చూపించడం వెన్నుపోటా..! హామీలన్నీ అమలు చేయడం వెన్నుపోటా..! అసలు వెన్నుపోటు అంటే ఏంటో అర్థం తెలుసా.. ప్రజలను నమ్మించి మోసం చేసిన మీది వెన్నుపోటు.. అభివృద్ధిని పక్కనపెట్టి.. అన్యాయాలు, అక్రమాలు చేసి నమ్మిన ప్రజలను మీరు వెన్నుపోటు పొడిచారు అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసిపి పార్టీ ప్రజల ఆగ్రహానికి గురై ఏడాది అయింది.. వైసిపి పార్టీ చచ్చిన రోజుని, భూస్థాపితం అయ్యిందని సంవత్సరీకం చేసుకుని ప్రజలకు క్షమాపణలు చెప్పండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసేన ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ కూటమి భాగస్వామ్యంతో ఏర్పడిన ప్రభుత్వం జనరంజక పాలన అందిస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఏడాదిలోపే అమలు చేయడ శుభ పరిణామం అన్నారు. రాష్ట్ర ప్రజలను, తల్లిని, చెల్లిని, నిరుద్యోగులను, ఎస్సీ,ఎస్టీ, బీసీలను ఇలా అన్ని వర్గాలను మోసం చేసి మాట తప్పి, వెన్నుపోటు పొడిచిన జగన్ ఇప్పుడు కపట నాటకాలు ఆడుతున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తన సొంత నిధులను వెచ్చించి కష్టాల్లో, బాధల్లో ఉన్న వారిని ఆదుకునేందుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు గతంలో ఏ నాయకుడు చేయలేదన్నారు. వాస్తవాలు ఏంటో ప్రజలకు తెలుసని ఇకనైనా వైసీపీ నాయకులు బుద్ధి తెచ్చుకొని ప్రవర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గంలోని కూటమి పార్టీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా కూనవరంలో వేడుకలు



**కూనవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వైసిపి పాలన అంతరించి సంవత్సరం గడిచిన సందర్భంగా టిడిపి శ్రేణులు వేడుకలు నిర్వహించారు . కూనవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు చెలికాని ఉమామహేశ్వరరావు వెంకట్ లక్ష్మి దంపతులచే కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. సాయంత్రం కూనవరం గ్రామం నుండి టేకుల బోర్ వరకు ర్యాలీ నిర్వహించి టపాసులు కాల్చి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అప్పారావు గడ్డిపాటి ప్రసాద్ చెలికాని ఉమా జనసేన నుండి నరేంద్ర కుమార్ వైస్ ఎంపీపీ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## టోర్నమెంట్ విజేతలకు బహుమతుల పంపిణీ ఎమ్మెల్యే వరుపుల



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరంలో జూనియర్ కాలేజీ గ్రౌండ్ నందు చేపట్టిన వరుపుల రాజా స్మారక మెగా క్రికెట్ టోర్నమెంట్, గ్రౌండ్ టీం, బొదిరెడ్డి గోపి యువసేన ఆధ్వర్యంలో చేపట్టారు, రాష్ట్రస్థాయిలో చేపట్టిన ఈ క్రికెట్ టోర్నమెంట్ కు 40 టీములు పాల్గొనగా 22 రోజులపాటు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రథమ స్థానంలో ఏలేశ్వరమునకు చెందిన బ్యాడ్ బాయ్స్ టీం విజయం సాధించగా రన్నర్‌గా జగ్గంపేటకు చెందిన వారియర్స్ టీం నిలిచింది. గెలుపొందిన టీములకు ప్రథమ బహుమతి 50 వేలు నగదు షీల్డ్ ను యువనేత బొదిరెడ్డి గోపి సమకూర్చగా స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, చేతుల మీదుగా అందజేసారు. రన్నర్ టీంకు 30000 నగదు షీల్డ్ ను ముగడ శ్రీనివాస్ సమకూర్చగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి చేతులు మీదుగా అందజేసారు. శిడగం బాలు,కిలారీ రాంబాబు, గొంతిరెడ్డి రవి మేన్ ఆఫ్ ది మ్యాచ్, సిరీస్ లకు సమకూర్చగా,ఎస్ ఐ రామలింగేశ్వరరావు, స్థానిక నేతల చేతుల మీదుగా అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ గెలుపొందిన ప్రథమ ద్వితీయ టీం లను అభినందించారు. యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు. గోపి మాట్లాడుతూ. దివంగత వరుపుల రాజా స్మారక మెగా క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతి టీంకు అభినందనలు తెలిపారు. సుమారు 20 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్న క్రికెట్ టీమ్లకు అన్ని వసతులు కల్పించిన కమిటీ సభ్యులను అభినందించారు. ప్రథమ స్థానంలో ని లిచిన ఏలేశ్వరం బ్యాడ్ బాయ్స్ టీంను. రన్నర్ గా నిలిచిన జగ్గంపేటకు చెందిన వారియర్స్ టీం ను అభినందించారు. స్థానిక ఎమ్మెల్యే సత్య ప్రభ గారి సూచనలతో రానున్న రోజుల్లో ఏలేశ్వరంలో ఉన్న ఆట స్థలాన్ని. అన్ని వసతులు కల్పించే తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొదిరెడ్డి గోపి, ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, యాల జగదీష్, ముగడ శ్రీనివాస్, కర్రోతు గాంధీ, శంఖాన్ని బాబ్జి, రుచి రమేష్, అనంతారపు రాజు, ఇన్చార్జ్ ప్రిన్సిపల్ కారోతు బాబ్జి, సిడగం ఫణి, ప్రభాకర్, గ్రౌండ్ టీం సభ్యులు పలువురు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## పెద్దాపురంలో 'వెన్నెపోటు దినం' నిర్వహణ

**- పాల్గొన్న వైసిపి నాయకులు, కార్యకర్తలు**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా, పెద్దాపురం నియోజకవర్గంలో వైసిపి పార్టీ రాష్ట్ర నాయకులు దవులూరి సుబ్బారావు ఆధ్వర్యంలో బుధవారం వైసిపి నాయకులు, కార్యకర్తలు వెన్నెపోటు దినం కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా సామర్లకోట ప్రసన్నాంజనేయ నగర్‌లో గల వైసిపి పార్టీ కార్యాలయం నుండి పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీగా పాదయాత్ర చేపట్టి, ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దవులూరి సుబ్బారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేసి గద్దెనెక్కి నేటికి సంవత్సరం అయిందని, ఇప్పటికి కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. అందుకే ఈ రోజు రాష్ట్ర ప్రజలను మోసం చేసినందుకు పార్టీ ఆదేశాల మేరకు వెన్నెపోటు దినంగా ఈ కార్యక్రమం నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్లు నెక్కంటి సాయిప్రసాద్, ఊబా జాన్‌మోజెస్, వైసిపి నాయకులు ఆవాల లక్ష్మీనారాయణ, ఎంపిపి పెంకే సత్యవతి, కంటే రాఘవ, కురందాసు గణేష్, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిత్య యోగ సాధనతోనే యోగాంధ్రప్రదేశ్ రూపుకల్పన



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ నిత్య యోగా సాధన చేయాలని అప్పుడే యోగాంధ్రప్రదేశ్ రూపుదిద్దుకుంటుందని, ప్రభుత్వం నిర్దేశించిన ఆశయ సాధన సాధ్యం అవుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్, యోగాంధ్ర నోడల్ అధికారి ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు. స్థానిక ఆర్ట్స్ కళాశాల సమీపంలో గ్రాంట్ ట్రంక్ రోడ్డు లో 10 వ రోజు గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, యోగ సాధనకు వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియ జేస్తున్నామన్నారు. ప్రతిరోజు యోగ సాధన వలన మానసిక ఉల్లాసం కలిగి మనసు ప్రశాంతంగా ఉంటుందని తద్వారా ఎన్నో రుగ్మతలు దూరమవుతాయని ఆయన అన్నారు. జూన్ 21 వ తేదీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొని అంతర్జాతీయ యోగా దినోత్సవ విశాఖపట్నంలో రాష్ట్ర స్థాయి కార్యక్రమంకి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇదే సందర్భంను పురస్కరించుకుని జిల్లా స్థాయి లో 5 లక్షల 40 వేల మంది యోగసాధికులు వారి పేర్లు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. యోగా సాధన ఒక గ్రామ మండల సచివాలయ వార్డు జిల్లా స్థాయిలో ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవలసినదిగా ఆయన తెలియజేశారు. యోగగురువు కే ఎన్ వి శ్రీధర్ నేతృత్వంలో ఎన్ అనంతలక్ష్మి యోగ సాధన చేయించారు. డి వి వి ఎస్ ఎస్ అవినాష్, సత్య కళ్యాణి వివిధ యోగాసనాలను వేసి చూపించారు. అనంతరం బ్రహ్మకుమారిల సోదరి మౌనిక రాజయోగ ధ్యానం చేయించారు. ఈ సందర్భంగా యోగా సాధన కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి ఆర్ కృష్ణ నాయక్ , జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె ఎన్ జ్యోతి, యోగాంధ్ర జిల్లా సమన్వయ కర్త అధికారి పి. కాజియా, జిల్లా ఆయుష్ ఆయుర్వేద అధికారి డా. కె సిహెచ్ రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, జిల్లా బిసి సంక్షేమ అధికారి బి శశాంక, గిరిజనులు , విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# సన్‌ఫీస్ట్ మామ్స్ మ్యాజిక్ 'షైన్స్'ని విడుదల చేసిన ఐటీసీ




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రముఖ ఫుడ్ విభాగ ఉత్పత్తుల సంస్థ ఐటీసీ సన్‌ఫీస్ట్ మామ్స్ మ్యాజిక్, తమ మామ్స్ మ్యాజిక్ షైన్స్ షైనీ బటర్ ( వెన్న)కుకీని విడుదల చేసింది. ఇది బటర్ కుకీ ప్రియులకు ఆనందకరమైన కొత్త అనుభవాన్ని అందిస్తామనే వాగ్దానం చేస్తోంది. ఒక తల్లి తన బిడ్డలో ప్రతిభను బయటకు తీసుకువచ్చినట్లే, ఈ కరకరలాడే, వెన్నతో కూడిన కుకీని సున్నితమైన చక్కెర గ్లేజింగ్ ద్వారా ప్రత్యేకంగా తయారు చేశారు. ఇది కుకీ యొక్క మెరుపును సజీవంగా తెస్తుంది. దీని కోసం, మామ్స్ మ్యాజిక్ నదియా మొయిదుతో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన కొత్త టీవీసీ ని విడుదల చేసింది, ఇది దాని తాజా ఆవిష్కరణ గురించి వెల్లడిస్తుంది. రుచి మరియు ఆకృతిని పెంచే ప్రత్యేకమైన మెరిసే చక్కెర గ్లేజింగ్‌తో రూపొందించబడిన, ఈ కుకీలోనోరూరించే వెన్న నింపబడింది, కుకీ కొరికిన ప్రతిసారీ మహోన్నతమైన మరియు సంతృప్తికరమైన రుచిని అందిస్తుంది. దీనిలోని కరకరలాడే ఎనిమిది పొరలు ఒక ప్రత్యేకమైన, నోటిలో కరిగిపోయే అనుభవాన్ని సృష్టిస్తాయి, అసమానమైన ట్రీట్‌గా మారుస్తాయి. రోజువారీ స్నాక్స్ అనుభవాన్ని షైన్స్ మెరుగుపరుస్తుంది, ఇది పగటిపూట తినడానికి , టీ-టైమ్ క్షణాలను ఆస్వాదించటానికి సరైన అనుబంధంగా మారుస్తుంది. మామ్స్ మ్యాజిక్ ఒక టీవీసీని విడుదల చేసింది, ఇది తన బిడ్డ ఎదుగుదలలో ఒక తల్లి యొక్క తిరుగులేని మద్దతు యొక్క సారాంశాన్ని అందంగా ఒడిసిపడుతుంది. ఈ చిత్రంలో, నదియా మొయిదు ఒక తల్లి పాత్రను పోషించారు. ఆమె క్రంచీ బటర్ కుకీపై సున్నితమైన చక్కెర గ్లేజింగ్‌ను వర్తింపజేయడం వల్ల దానిలోని మెరుపు ఎలా బయటపడుతుందో అందముగా తెలియజేస్తారు. అదేవిధంగా, చెన్నైలో చెస్ శిక్షణ పొందాలనే తన కుమార్తె కలను నెరవేర్చడానికి మద్దతు ఇవ్వడం , దానికోసం తమ మామగారిని సున్నితంగా ఒప్పించడం, తద్వారా ఆమె తన బిడ్డ సామర్థ్యాన్ని వెలికి తీసుకురావటానికి కృషి చేయటం దీనిలో కనిపిస్తుంది. తమ పిల్లలలోని ఉత్తమతను బయటకు తీసుకురావడానికి అదనపు కృషి చేసే తల్లులకు ఈ టీవీసీ ఒక నివాళి అని ఈ ఆవిష్కరణ సందర్భంగా ఐటీసీ లిమిటెడ్ బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అలీ హారిస్ షేర్ తెలిపారు.

# నేడు శ్రీ మరిడమ్మ అమ్మవారి పందిరి రాట ముహూర్తం





**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి ఆషాఢ మాస జాతర మహోత్సవాలు పురస్కరించుకుని ది.24-6-2025 నుండి 31-07-2025 వరకు జరుగు జాతర మహోత్సవాలు పురస్కరించుకుని శ్రీ అమ్మవారి గోపురంను నీటితో శుభ్రపరిచారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి తెలుపుతూ 5వ తేది ఉదయం 8.40 ని.లకు శ్రీ అమ్మవారి పందిరి రాట ముహూర్తం చేయబడునని అసిస్టెంట్ కమీషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్దాన సిబ్బంది కె.వెంకటరమణ, భక్తులు, పాల్గొన్నారు.

# సైకో ప్రభుత్వంతో ఆంధ్ర ప్రజలకు విముక్తి -సైకో విముక్తి దినోత్సవం : ఎమ్మెల్యే నల్లమిల్లి



**-ప్రజలను వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు**

**- వెన్నుపోటు దినం : మాజీ ఎమ్మెల్యే సత్తి**

**-అధికార - ప్రతిపక్ష నేతల హెూరాహెూరీగా నిరసన**

**అనపర్తి,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టి సంవత్సర కాలం పూర్తవుతుంది.ఈ సంవత్సర కాలంలో ఎన్డీఏకూటమి,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, ఈ ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని, గత ప్రభుత్వ పాలన సైకో పాలనని, సైకో పాలనతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలు విముక్తి పొంది సంవత్సర కాలమవుతుందని అందువల్ల ఈరోజుని సైకో విముక్తి దినోత్సవం జరుపుకుంటున్నామనిఅనపర్తి ఎమ్మెల్యేనల్లమిల్లి రామ కృష్ణారెడ్డి అన్నారు. ఈసైకో విముక్తి సందర్భంగా అనపర్తి నియోజకవర్గ ఎన్డీఏ నాయకులతో కలిసి అనపర్తి గాంధీ బొమ్మ సెంటర్ వద్ద బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి అధికార పార్టీ నేతలు, స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సంబరాలు చేసుకున్నారు. మరోపక్క ప్రతిపక్ష నేత మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఎన్డీఏ కూటమి నాయకులు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలను మోసం చేసి, అమలు కాని వాగ్దానాలు చేసి, మాయ మాటలు చెప్పి అధికారం చేపట్టారని, గతంలో ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచి, ఈ రోజున రాష్ట్ర ప్రజలను కూడా వెన్నుపోటు పొడిచారని అందువల్ల ఈరోజున రాష్ట్ర ప్రతిపక్ష నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు వెన్నుపోటు దినం నిర్వహించడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. వెన్నుపోటు దిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి, రాజమండ్రి సిటీ మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, ఇతర వైసిపి నాయకులు కార్యకర్తలు కలిసి అనపర్తి వైఎస్ఆర్సిపి కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి, స్థానిక దేవి చౌక్ వద్ద ప్రజలను మోసం చేసిన ప్రభుత్వానికి నిరసన తెలుపుతూ చెవిలో పువ్వులు పెట్టుకుని ఎన్డీఏ ప్రభుత్వంపై వ్యతిరేకత చాటారు. అనంతరం స్థానిక తహసిల్దార్ వారి కార్యాలయం చేరుకుని తాసిల్దారు వారికి వినతి పత్రం అందజేస్తారు. అధికార, ప్రతిపక్ష నేతలు ఒకరిపై ఒకరు మాటలు తూటాలను పేలుస్తున్నారు. తమ ప్రభుత్వం గొప్పది, ప్రజలు తమ పాలనను మెచ్చుకుంటున్నారని ఒకరు అంటుంటే, కాదు కాదు మా ప్రభుత్వమే గొప్పని, మా ప్రభుత్వాన్ని ప్రజల కోరుకుంటున్నారని మరొకరు అంటున్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను అధికారి పార్టీ నేతలు ఎత్తిచూపుతుంటే, ఈ ప్రభుత్వం ప్రజలను తప్పుదారి పట్టించి ప్రజలకు రాక్షసపాలని అందిస్తుందని ప్రతిపక్ష పార్టీ నేతలు చెబుతున్నారు. ఇది ఏమైన ఎన్నికలు సమీపిస్తున్నాయా అన్న రీతిలో అధికార, ప్రతిపక్ష నాయకులు తమ నిరసన గలాన్ని తెలుపుతున్నారు.

# సుంకర రాంబాబు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా అధికార ప్రతినిధి సుంకర రాంబాబు వెన్నుపోటు దినం కార్యక్రమానికి కార్యకర్తలతో కలిసి సుమారు వంద బైకులతో ర్యాలీగా ప్రత్తిపాడు బయలుదేరారు.ఈ సందర్భంగా సుంకర రాంబాబు మాట్లాడుతూ వైసిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,ప్రతిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమానికి కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీగా బయలుదేరడం జరిగిందని,కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని ఆయన కోరారు. అనంతరం వినాయక కాంప్లెక్స్ వద్ద ఉన్న దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి స్థానిక వైసిపి నేతలు సుంకర రాంబాబు,సామంతుల సూర్యకుమార్, కోరాడ ప్రసాద్ లు పూలమాలలు వేసి ర్యాలీగా బయలుదేరారు.ఈ కార్యక్రమంలో వంగలపూడి రమణ,అనంత రమేష్,పైల విజయ్కుమార్ నడిమింటి కృష్ణ,అంకంరెడ్డి రాజా,నక్కిన శ్రీను,శిడగం సత్తిబాబు,మామిడి లక్ష్మణ్ తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, మర్లావ గ్రామంలో 3వ తేది రాత్రి గ్రామానికి చెందిన సందక లక్ష్మి, వీరబాబు దంపతులకు చెందిన తాటాకు ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోవడంతో బుధవారం పెద్దాపురం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి, గ్రామ సర్పంచ్ తోట రామకృష్ణలు బాధితులను పరామర్శించి, బాధితులకు 25 కెజిల బియ్యం, కూరగాయలు, నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ప్రసాద్, తదితరులు ఉన్నారు.

# సత్యప్రమాణంలో నిజాయితీవైపు నిలిచిన గణపయ్య - ఎమ్మెల్యే నల్లమిల్లి



**అనపర్తి, మేజర్ న్యూస్ :** నాడు అధికారంలో ఉన్న సత్తి సూర్యనారాయణ రెడ్డి, ప్రతిపక్షంలో ఉన్న నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బిక్కవోలు లక్ష్మీ గణపతి ఆలయంలో సత్య ప్రమాణం చేసి ఆంధ్ర ప్రజలంతా అనపర్తి వైపు చూసిన ఘటన. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిక్కవోలు లక్ష్మీ గణపతి ఆలయంలో గతంలో సత్య ప్రమాణం చేయడం జరిగిందని, సత్య ప్రమాణంలో నాలో నిజాయితీ ఉంది కాబట్టే ఆ గణపయ్య మా వైపు నిలబడి మాకు అధికారం కలిగించాడని, మా నిజాయితీతో పాటు మా ప్రత్యర్థి, నాటి ఎమ్మెల్యే, ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి అవినీతిని తేటతెల్లం చేశారని అన్నారు. ఇదే రోజున ఆ లక్ష్మీ గణపతి స్వామి వారి ఆశీస్సులతో అనపర్తి నియోజకవర్గం ప్రజలు 20వేల పైచిలుకు మెజార్టీ ఇచ్చి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచి ఏడాది పూర్తయిన సందర్భంగా ఈరోజు'సత్య ప్రమాణం రుజువైన రోజు'గా ప్రకటించి ఆ బిక్కవోలు లక్ష్మీ గణపతి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు. కూటమి కార్యకర్తల ఆధ్వర్యంలో నల్లమిల్లి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి తెలుగు మహిళలు, నాలుగు మండలాల నుంచి ఎన్డీఏ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కూటమి ఏడాది పాలన ప్రచార ఆర్భాటమే...



**-వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు**
**-పిఠాపురం వైసీపీ ఇన్చార్జ్ వంగా గీతా విశ్వనాథ్**
**-వెన్నుపోటు దినం కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన వైసీపీ శ్రేణులు**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయలేదని వైసీపీ పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ వంగా గీత అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు వెన్నుపోటు దినం అనే కార్యక్రమాన్ని పిఠాపురంలో బుధవారం నిర్వహించారు. స్థానిక బంగారమ్మ రావి చెట్టు సెంటర్ నుండి స్థానిక తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయం అధికారులకు వినతిపత్రం అందించారు. సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ... ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రచార ఆర్భాటం తప్పితే సంక్షేమం, అభివృద్ధి ఎక్కడా కానరావడం లేదని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని మండిపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు... తొలి సంతకాలకు వన్నెతెచ్చిన నాయకులు వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్మోహన్రెడ్డి మాత్రమేనని, చంద్రబాబు హామీలు ఇవ్వడం, కాలయాపన చేయడం ఆయనకు ఆనవాయితీగా మారిందన్నారు. గత ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలే కాకుండా 18 ఏళ్ల నిండిన మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామని చెప్పారన్నారు. 50 ఏళ్లకే పింఛన్ అందిస్తామన్న హామీని కూడా అమలు చేయలేదన్నారు. కేవలం పింఛన్లు మాత్రమే పంపిణీ చేస్తున్నారని, అందులో కూడా 11 నెలల్లో 3 లక్షలకు పైగా పింఛన్లకు కోత పెట్టారన్నారు. వైసీపీ హయాంలో 1.30 లక్షల మంది సచివాలయ ఉద్యోగాలు కల్పించామన్నారు. 2.50 లక్షలకు పైగా వాలంటీర్లను పెట్టి ప్రతి సంక్షేమ పథకాన్ని నేరుగా ప్రజలకు అందేలా చూశామన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన చంద్రబాబు.. సంపద సృష్టి జరిగితేనే ఇస్తామనే ధోరణిలో వెళ్తున్నారని తెలిపారు. ఇప్పుడు ఉపాధి నిధులతో మినహా ఎక్కడైనా అభివృద్ధి పనులు జరుగుతున్నాయా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో మంజూరైన పనులే ఇప్పుడు చేస్తున్నారని గుర్తు చేశారు. కూటమి పాలనలో ప్రచారం తప్పితే అభివృద్ధి లేదన్నారు. రేషన్ వెహికల్స్ తీసేశారని, ప్రజలను రేషన్ డిపోలు చుట్టూ తిప్పుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పిఠాపురం నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.

## 'చేయూత'గా చెక్కుల అందజేత



**కాకినాడ,మేజర్ న్యూస్ :** విధి నిర్వహణలో మరణించిన హోమ్ గార్డ్స్ కుటుంబాలకు 'చేయూత'గా చెక్కులను కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హొంగార్డ్స్ సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు.కాకినాడ జిల్లా పోలీసుశాఖలో హోంగార్డులుగా పని చేసి, ఇటీవల మరణించిన హోమ్ గార్డ్స్ హెచ్జి-145, కె.మణిరాజు మరియు హెచ్జి-404 ఎం.వి.జి.కృష్ణ లకు "చేయూత"ను అందించేందుకు హోంగార్డ్స్ సిబ్బంది సమీకరించిన ఒక్కరోజు డ్యూటీ అలవెన్సు, జనరల్ హోమ్ గార్డ్స్ మరియు డెప్యూటేషన్ హోం గార్డ్స్ సిబ్బంది నుండి వచ్చిన చెక్ లను జిల్లా ఎస్పీ బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వారికి అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ పోలీసుశాఖలో హోంగార్డుగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన లేదా ప్రమాదవశాత్తు లేదా అనారోగ్య కారణాలతో మృతి చెందిన హోంగార్డు కుటుంబాలను ఆర్థికంగా ఆదుకొనేందుకు కాకినాడ పోలీసు యూనిట్లో పని చేస్తున్న హోంగార్డ్సు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, ఒక్క రోజు డ్యూటీ అలవెన్సు మొత్తాన్ని సమీకరించి వారి కుటుంబాలకు "చేయూత"గా అందజేయడం అభినందనీయమన్నారు. ఈ తరహా చర్యలు చేపట్టడం వలన పోలీసు ఉద్యోగుల్లో ఐకమత్యం పెరగడంతోపాటు, వారి కుటుంబాలకు అండగా ఉన్నామన్న భరోసా లభిస్తుందని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లాలో హోంగార్డులుగా సుదీర్ఘ కాలం పని చేసి, మరణించిన హోంగార్డు కె.మణిరాజు మరియు ఎం.వి.జి.కృష్ణ ల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకొనేందుకు 'చేయూత'గా హొంగార్డ్సు సమకూర్చిన ఒక్కరోజు డ్యూటీ అలవెన్సు రూ.4,51,560/- (జనరల్ హోమ్ గార్డ్స్ 636 మంది నుండి) మరియు 2,00,220/- (డిప్యుటేషన్ హోం గార్డ్స్ 282 మంది నుండి)ల చెక్కులను, అలాగే సెంట్రల్ వెల్ఫేర్ ఫండ్ నుండి వచ్చిన మెడికల్ చెక్స్ 10,000/ లను హెచ్జి 951మరియు 161 లకు, జిల్లా ఎస్పీ పోలీసు కార్యాలయంలో బుధవారం అందజేసారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్సు ఆర్ఐ ఎం.నరసింహమూర్తి పాల్గొన్నారు.

# కూటమి ఏడాది పాలన ప్రజారంజకం





**- అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం**

**ఆత్రేయపురం, మేజర్న్యూస్ :** తెలుగుదేశం జనసేన బిజెపిల కూటమి ఏడాది పాలన ప్రజారంజకంగా సాగిందని కూటమి నాయకులు ముదునూరి వెంకటరాజు, కూసంపూడి రామకృష్ణంరాజు, ముళ్ళపూడి భాస్కరరావు, జుజవరపు హరిబాబు, కాయల జగన్నాథం లు అన్నారు. బుధవారం కూటమి పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా ఆత్రేయపురం కాలువ రేవు సెంటర్లో కూటమి నాయకులు, కార్యకర్తలు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపు మేరకు ఆనందోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా భారీ కేకును కట్ చేసి పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. మహిళలు మోదీ చంద్రబాబు పవన్ కళ్యాణ్ లోకేష్లకు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా ఓటమి నాయకులు మాట్లాడుతూ పెన్షన్లు 4000 పెంచడంతో పాటు, సకాలంలో ధాన్యం కొనుగోలు, సీఎంఆర్ఎఫ్ నిధుల ద్వారా ఆపదలో వున్న వారికి ఆపన్న హస్తం, రేషన్ డిపోలు పునఃప్రారంభించి అందరికీ అందుబాటులో రేషన్ సరుకులు అందిస్తున్న ఘనత కూటమికే చెందుతుందని అన్నారు.అలాగే ఈ నెలలో తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి 15000 అందించేందుకు కార్యాచరణ రూపొందిస్తూ ఇచ్చిన హామీలు నిలబెట్టుకుని ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వానికి అన్ని వర్గాల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎస్ రాజు, చిటికెన సత్యనారాయణ, దండు రాంబాబు, తోట రజిని, మెర్ల నాగేశ్వరరావు, మండలంలోని తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## 21వ రోజుకి చేరిన ఆదివాసి రిలే నిరాహార దీక్షలు



**చింతూరు, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం,చింతూరు ఐటీడీఏ ఎదుట 21వ రోజు రిలే నిరాహార దీక్షలు కార్యక్రమానికి ఆదివాసి జేఏసీ నాయకులు తిమ్మా సాయివెంకటరమణ, కారంగూడెం గ్రామ పెద్దలు, యువత రిలే నిరాహార దీక్షలలో పాల్గొన్న వారికి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ రిలే నిరాహార దీక్షలను ఉద్దేశించి తిమ్మా సాయి మాట్లాడుతూ...2025 జనరల్ డీఎస్సీ నుండి షెడ్యూల్డ్ ప్రాంత ఆదివాసీ టీచర్స్ పోస్టులు మినహాయించి, యుద్ధ ప్రాతిపదికన 100% స్థానిక ఆదివాసీ పట్టభద్రులతోనే భర్తీ చేసేందుకు ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్స్ విడుదల చేయాలని, తక్షణమే (టిఏసి) ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ ఏర్పాటు చేసి తీర్మానం చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలని, జీవో నెంబర్ 3కు చట్ట బద్ధత కల్పిస్తామని ఎన్నికల ముందు అరకులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని అమలు చేయాలని, వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్స్ విడుదల చేయాలని, ఐటిడిఏల ద్వారా ట్రైకార్ రుణాలు నిరుద్యోగ యువతకు తక్షణమే మంజూరు చేసి ఉపాధి కల్పించాలని మొదలైన సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ తలపెట్టిన రిలే నిరాహార దీక్షలకు ప్రతి గ్రామన ఉన్న యువత తరలి రావాలి అని పిలుపు నిచ్చారు. అనంతరం ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్ మాట్లాడుతూ మాట్లాడుతూ...ఆదివాసీలకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం భారత రాజ్యాంగంలోని ఐదవ ఆరవ షెడ్యూల్ లోని భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 244(1) ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉన్న ఆదివాసీ ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం పేరా -4 ప్రకారం (టిఏసి) ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ కమిటీ ఏర్పాటు చేసి తక్షణమే తీర్మానం చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించి ఆదివాసీ నిరుద్యోగ పట్టభద్రుల భవిష్యత్తును కాపాడాలని టీఏసీ కమిటీ ప్రజా ప్రతినిధులకు, మరియు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ జేఏసీ చైర్మన్ జల్లి.నరేష్, కే.స్వరూప, ఇందు, సరిత, దేవి వీరలక్ష్మి, కారం సుబ్బారావు, మడకం అశోక్, కారం చంటి, మంగాదేవి, లక్ష్మి, కే.భావన, కే.పద్మ, కే.సంతకుమారి, కే.పొద్దయ్య, సిద్ధు పాల్గొన్నారు.

## పురుషోత్తపట్నం గ్రామంలో ప్రారంభం కానున్న విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

**- పురుషోత్తపట్నం ఆలయ అభివృద్ధి కమిటీ**



**ఎటపాక,మేజర్న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో జరిగే , శ్రీ సీతారామచంద్ర స్వామివారి జీవ శిలా ధ్వజస్తంభ, మరియు బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి, పోతురాజు, మహాలక్ష్మి అమ్మ, గుట్ట ముసలమ్మ తల్లి, గ్రామ దేవతల యంత్ర ఆలయ పునఃప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం 5వ తారీఖు నుంచి 8వ తారీకు వరకు కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఏడవ తారీఖు శనివారం రోజున ఉదయం ఎనిమిది గంటల 40 మూడు నిమిషాలకు విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 8వ తారీఖున ఉదయం 10:30 నుంచి ఆడబిడ్డలు అమ్మవారికి బోనాలు చెల్లించే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కావున ఈ కార్యక్రమంలో ఎక్కువమంది భక్తులు పాల్గొని, స్వామివారి మరియు అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము అని గ్రామ ఆలయ అభివృద్ధి నిర్వహణ కమిటీ అర్తిమాల రామచంద్రరావు, కుందూరు రామిరెడ్డి, చేకూరి వెంకట రమేష్, రాయపాటి రాధా, మార్తల రామిరెడ్డి, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విజ్జిగిరి రాంబాబు, అన్నం ఏడుకొండలు రెడ్డి, విజ్జిగిరి రవితేజ, బొరెడ్డి లక్ష్మారెడ్డి, సారెడ్డి శ్రీనివాసరెడ్డి, దుద్దుకూరి శ్రీనివాసరావు, పుట్టి వెంకట వాసుదేవరాయులు, గొంగటి వెంకట్రామిరెడ్డి, సారెడ్డి ఏడుకొండలు, భోగాల చెన్నారెడ్డి, అన్నం జైచంద్ర రెడ్డి, పుట్టి శ్రీనివాసరావు, చేకూరి రామకృష్ణ, సారెడ్డి ఏడుకొండలరెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా తెలియజేసారు.

# 'యోగా'తో ఆరోగ్యకర సమాజం నిర్మాణం





**– జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్**

**రంపచోడవరం, మేజర్ న్యూస్** : ప్రతీరోజు 40 నిమిషాలు సేపు యోగా చేసి, ఆరోగ్యంగా జీవించాలని ఏ.ఎస్.ఆర్. జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ సూచించారు. గంగవరంలో వేల మందితో బుధవారం గిరిజన యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. గంగవరం ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో వేలమంది గిరిజనులతో నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు యోగా చేయడం అవసరమని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ రోజూ 40 నిమిషాలు యోగా చేయడం ద్వారా అందరూ ఆరోగ్యంగా జీవించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, వివిధ శాఖల సిబ్బంది, మహిళా సంఘాలు, అంగన్వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్, రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, డీఎఫ్ఓ రవీంద్ర ధామ, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ జ్యోతి ప్రజ్వలన చేసి యోగా శిబిరాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 200 మంది మాస్టర్ యోగా ట్రైనర్ల ద్వారా సుమారు 3000 మంది ట్రైనర్లకు యోగా శిక్షణ అందించామని, వారి ద్వారా ప్రతి సచివాలయం పరిధిలో 50 మందికి ప్రత్యేకంగా యోగ శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రతిరోజూ కనీసం 40 నిమిషాలు యోగా చేయడం ద్వారా అనేక రకాల శారీరక, మానసిక రుగ్మతల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో యోగాపై అవగాహన కల్పించడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో ప్రధానమంత్రి సమక్షంలో నిర్వహించనున్న యోగా దినోత్సవానికి జిల్లా నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరు కావాలన్నారు. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ యోగా అనేది ప్రాచీన భారతీయ సంపదగా పేర్కొన్నారు. ఇది మానవ ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమైన సాధనమని, ప్రతీ పౌరుడు ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండగలడని పేర్కొన్నారు. యోగా శిబిరానికి హాజరైనవారు తమ గ్రామాల్లో యోగా పై అవగాహన కల్పించాలని సూచించారు. ఐటీడీఏ పీఓ కట్టా సింహాచలం మాట్లాడుతూ 2014లో ప్రపంచ యోగా దినోత్సవంగా జూన్ 21వ తేదీని ఐక్యరాజ్యసమితి ప్రకటించిందని, ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా ప్రతి గ్రామానికి యోగా పరిచయం చేయడం జరుగుతోందని తెలిపారు. యోగా చేసే అలవాటు ప్రజల ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.రుక్మాంగదయ్య, వెలుగు ఏపీడీ దేగలయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, తాసిల్దార్లు శ్రీనివాసరావు, పి.రామకృష్ణ, బాలాజీ, డిప్యూటీ తాసిల్దార్ స్వామి, ఎంపీడీవోలు లక్ష్మణ్, శ్రీనివాసరావు దొర, విశ్వనాథ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు రామతులసి, కృష్ణమోహన్, సిడిపిఓలు సంధ్యారాణి, లక్ష్మి, లక్ష్మీ ప్రసన్న, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బి.ఎస్. కుమార్, కె. తిరుపతిరావు, భవానీ, బి. కిషోర్, వైస్ ఎంపీపీ గంగాదేవి, సర్పంచ్ కలుము అక్కమ్మ, మాజీ ఎంపీపీ తీగల ప్రభ, వెలుగు సంఘాల మహిళలు, అంగన్వాడి కార్యకర్తలు, సూపర్వైజర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ యోగా ఆంధ్ర కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడినందుకు జిల్లా యంత్రాంగానికి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# తుని ఘటనలో మాపై వచ్చిన అభియోగాలు నిరూపితం కాలేదు

**– ఎవరో అరాచక శక్తులు చేసిన పనికి ఉద్యమ నాయకులపై పెట్టడం సరికాదని ఆనాడే కేసు కొట్టివేశారు.**

**– కేసు అప్పీల్ ఉపసంహరిస్తూ జీవో విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేసిన కాపు ఉద్యమ నేత ఆకుల రామకృష్ణ.**



**రావులపాలెం, మేజర్ న్యూస్** : ఎన్నో సార్లు కోర్టు వాయిదాలకు వెళ్ళామని 2016 తుని ఘటనలో మాపై వచ్చిన అభియోగాలు నిరూపితం కాలేదని, అరాచక శక్తులు చేసిన పనికి ఉద్యమ నాయకులపై కేసులు సరికాదని కేసులు కొట్టేవేశారని కాపు ఉద్యమ నేత. జేఏసి నాయకులు ఆకుల రామకృష్ణ అన్నారు. కాపు రిజర్వేషన్ పోరాటంలో భాగంగా 2021లో తునిలో జరిగిన రైలు దగ్ధం కేసులో తనతో పాటు 42 మందిపై రైల్వేశాఖ పెట్టిన కేసుపై అప్పీలు చేస్తూ జారీ చేసిన జీవోను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవడం పట్ల ఉద్యమ నేత ఆకుల రామకృష్ణ హర్షం వ్యక్తం చేసారు. ఈ విషయంలో తక్షణం స్పందించి జీవో జారీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం నాడు రావులపాలెం కాపు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆకుల మాట్లాడుతూ కాపు ఉద్యమంలో 2021లో తమపై రైల్వే శాఖ పెట్టిన కేసుకు సంబంధించి పలు మార్లు కోర్టు వాయిదాలకు హాజరయ్యామన్నారు. అయితే ఆ ఘటనలో తమపై పెట్టిన అభియోగాలు నిరూపితం కాలేదని ఆయన తెలిపారు. ఎవరో అరాచక శక్తులు చేసిన పనికి ఉద్యమ నాయకులపై కేసులు పెట్టడం సరికాదని ఆనాడు కేసు కొట్టివేసారన్నారని రామకృష్ణ అన్నారు. దీనిపై కూటమి ప్రభుత్వం హైకోర్టులో తిరిగి అప్పీలుకి వెళ్ళినట్టు తెలియడంతో తామంతా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని ఆకుల చెప్పారు. వెంటనే దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే అప్పీలు ఉపసంహరణ చేస్తూ జీవో నెంబర్ 869ని జారీ చేసేలా చర్యలు తీసుకున్నారని ఆయన తెలియజేశారు. ఈ నిర్ణయంతో ఉద్యమంలో పాల్గొన్న వారందరికీ న్యాయం జరిగిందన్నారు. దీన్ని చారిత్రాత్మక విజయంగా భావిస్తున్నామని రామకృష్ణ పేర్కొన్నారు. ఏమైతే సమస్యలు ఉన్నాయో వాటిపై త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి కాపు తెలగ బలిజ ఒంటరి కులాలకు న్యాయం జరిగేలా రిజర్వేషన్ ఫలాలు అందేలా కోరతామన్నారు. గతంలో ఐదు శాతం రిజర్వేషన్లు కాపులకు అమలు చేసే అవకాశం వచ్చినా పట్టించుకోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పుడు ఈ అంశంపై రాద్ధాంతం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం అధ్యక్షులు నందం వీర వెంకట సత్యనారాయణ. జక్కంపూడి వెంకటస్వామి. నందం కాశీ విశ్వనాథ్, ఆకుల భీనేశ్వరరావు. సాధనాల సత్యనారాయణ. నందం సూరిబాబు. కె.అమ్మన్న. విళ్ల రాము, రాచకొండ సతీష్, కాపు సంఘం నాయకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## లాగరాయి, పిహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎడిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ శిరీష




**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్** : మండలంలోని లాగరాయి పిహెచ్‌సిను ఎడిఎం అండ్ హెచ్ఓ శిరీష ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. పిహెచ్సిలో పరిసరాలు, డెలివరీ రూమ్, వార్డ్, ఫార్మసీ, ల్యాబ్, ఓపి విభాగలను తనిఖీ చేసి, సూచనలు ఇచ్చారు. మొల్లిమెట్ల గ్రామానికి చెందిన గోపిశెట్టి శిరీష 3వ కాన్పులో లాగరాయి పిహెచసిలో ఏప్రిల్ 10న ప్రసవించడంజరిగింది. అనంతరం జూన్ 3న అనారోగ్యంతో రాజవొమ్మంగి పిహెచ్‌సి కికి తీసుకొని వెళ్లి, వైద్యసేవలు అనంతరం 108లో ఏలేశ్వరం తరలిస్తుండగా బిడ్డ మృతి చెందింది. ఘటనకు సంబందించిన ఏ ఎన్ ఎం, ఆశ వర్కర్లు అంగన్వాడీ లను పిలిచి రివ్యూ నిర్వహించారు. అనంతరం మొల్లిమెట్ల గ్రామంలో గోపిశెట్టి శిరీష దంపతులను కలిసి,శిశు మరణంకు సంబందించిన వివరాలు సేకరించడం జరిగింది. అలానే ఎంపిహెచ్ ఈ ఓప్రసాదరావు, హెల్త్ ఎడ్యుకేటర్ జాన్సీ రాణి ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నాగార్జున, సి హెచ్ ఓ కృపచార్యులు, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్, జె ఏమణిదీప్,స్టాఫ్ నర్స్ సుబ్బలక్ష్మి, ఎఫ్ఎన్ఓ భవాని, ఏఎన్ఎంఎస్ మంగరాజు, లక్ష్మమ్మ,ఆశ సత్యవతి, అంగన్వాడీ రాజేశ్వరి తదితరులు ఉన్నారు.

# అక్రమంగా గోవులను తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**–వాహనం సీజ్, గోశాలకు ఆవులు తరలింపు**

**– ఎస్ఐ చిన్న బాబు**

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్** : ఎటువంటి అనుమతులు లేకుండా ఐదు గోవులను తరలిస్తున్న బొలెరో వాహనం సీజ్ చేసి సంబంధిత వ్యక్తిపై కేసు నమోరు చేసినట్లు జడ్డంగి ఎస్ ఐ చిన్న బాబు తెలిపారు. బుధవారం వారికి వచ్చిన సమాచారం మేరకు జడ్డంగి చెక్ పోస్ట్ నందు వారి సిబ్బందితో వాహనాల తనిఖీ చేస్తుండగా అడ్డ తీగల కుచెందిన నేకురి కళ్యాణ్,అను వ్యక్తితన బొలెరో పికప్ వాహనంలో 5 ఆవులను అక్రమంగా తరలిస్తుండగా వాహనాన్ని సీజ్ చేసి, సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. గోవులను గోశాలకు తరలిస్తామన్నారు.



## కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా జగంపేట నియోజకవర్గంలో దీపావళి సంబరాలు

**–తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో సంక్రాంతి దీపావళి కలయబోయు సంబరాలు**



**జగ్గంపేట,మేజర్‌న్యూస్** : జగంపేటనియెాజకవర్గం జగంపేట పట్టణం లో స్థానిక పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో జనసేన పార్టీ ఆదేశాల మేరకు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా ముందుగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు మరియు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారి చిత్రాన్ని దీపాలతో అలంకరించారు. అనంతరం పవన్ కళ్యాణ్ గారి భారీ కటౌట్ ను జగ్గంపేట సెంటర్లో ఏర్పాటు చేసి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి కటౌట్ లకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం జనసేన నాయకులు కార్యకర్తలు జనసైనికులు కలిసి తుమ్మలపల్లి రమేష్ కేక్ కట్ చేసి జనసైనికులకు కార్యకర్తలకు తినిపించి శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం జగ్గంపేట సెంటర్ లో వాహనదారులకు ప్రజలకు స్వీట్లు పంచి తుమ్మలపల్లి రమేష్ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.

# 'వెన్నుపోటు దినం' కార్యక్రమంలో పాల్గొన్న చిర్ల జగ్గిరెడ్డి





## – వేలాదిగా విచ్చేసిన వైసీపీ శ్రేణులు

**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు తలపెట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి గారు రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించారు. ముందుగా పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరియు చిర్ల సోమ సుందర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రావులపాలెం వైసిపి కార్యాలయం వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి రావులపాడు మీదుగా మరల తిరిగి సెంటర్‌కి వచ్చి రింగ్ రోడ్ నుంచి అక్కడ ఉన్న రావులపాలెం తహసిల్దార్ ఆఫీస్ వద్ద తాసిల్దార్‌కి వినతిపత్రం అందజేశారు.

అనంతరం రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..బాబు అంటేనే మోసమని మోసానికి బ్రాండ్‌అంబాసిడర్ చంద్రబాబు అని మోసపూరితమైన వాగ్దానాలతో ఆ రోజు ఇచ్చిన హామీలు పథకాల అమలు చేసే సత్తా లేని చేతకాని ప్రభుత్వం అంటూ విమర్శించారు. కాంట్రాక్ట్ పనులు మొదలుకొని కరెంట్ ఒప్పందాల వరకు అన్ని తన అనుచరులకు కట్టబెట్టి ప్రజాధనాన్ని దోచిపెట్టే కార్యక్రమానికి చంద్రబాబు తెరలేపారన్నారు. పీక్ అవర్స్‌లో కరెంట్ సప్లై పేరిట యూనిట్ కు రూ.2.11లు అదనంగా రాష్ట్ర ప్రజలపై భారం మోపారన్నారు. అమరావతి నిర్మాణంలో వందల కోట్లు ముడుపుల కోసం మళ్లీ మళ్లీ నిర్మాణలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు ప్రభుత్వం, ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని అమలు చేయడం లేదు. సూపర్ సిక్స్ గాలికొదిలేశారు. 143 హామీలను పూర్తిగా పక్కన పెట్టారన్నారు. సీబీఎస్ఈ, నాడు–నేడు, పిల్లలకు ట్యాబులు అన్నీ ఆగిపోయాయి. అమ్మ ఒడికి పంగనామాలు పెట్టారు. మరోవైపు ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన లేదు. ఏడాది కావస్తోంది. పిల్లలకు కట్టాల్సిన ఫీజులు సున్నా. మా హయాంలో ప్రతి మూడు నెలలకూ ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చే వాళ్లం. ఇవాళ ఫీజులు గురించి పట్టించుకునే నాథుడు లేడు. పిల్లలను చదవించలేక తల్లిదండ్రులు చదువులు మానిపించేస్తున్న పరిస్థితి నెలకొందని, పేద పిల్లల పరిస్థితి ఏంటని ఆయన వాపోయారు. ఆరోగ్య శ్రీని కూడా పూర్తిగా నిర్వీర్యం చేశారు. మన హయాంలో 1000 ప్రొసీజర్లను 3000కు తీసుకుని పోయి రూ.25 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందించి, గ్రామంలో విలేజ్ క్లినిక్ ఏర్పాటు చేసి, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అందుబాటులోకి తీసుకొచ్చాం. గవర్నమెంటు ఆస్పత్రుల్లో జీరో వేకెన్సీ పాలసీ అందుబాటులోకి తెచ్చాం. అలాంటి పాలన మనం అందిస్తే, ఇవాళ పేషెంట్లకు ఆరోగ్య శ్రీ అందని పరిస్థితి నెలకొంది. ప్రతి నెలా రూ.300 కోట్లు చొప్పున ఏడాది బకాయిలు పెట్టారు. నెట్‌వర్క్ ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ పేషెంట్లను చూడ్డం ఆపేశారు. ఇవాళ పేదలు వైద్యంకోసం అప్పులు పాలు అవుతున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. మరోవైపు రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. ఆర్బీకేలు, ఇ–క్రాపింగ్, ఉచిత పంటల బీమా గాలికి వదిలేశారు.

ఇన్‌పుట్ సబ్సిడీ కింద సీజన్ అయ్యేలోగా రైతులకు తోడుగా సాయం చేసే కార్యక్రమం నిలిచిపోయింది. ఏడాది కాలంగా రైతు భరోసా లేదు. రైతులకు ధాన్యం సహా ఏ పంటకూ కనీస మద్దతు ధరలు రావడం లేదు. ఇప్పటికే రైతుల దగ్గర ధాన్యం అట్లాగే ఉందని మ హయాంలో కనీస మద్దతు ధర (ఎమ్మెస్పీ) మాత్రమే కాదు.. జీఎల్టీ రూపంలో ప్రతి ఎకరాకు రూ.10 వేలు అదనంగా రైతుకు వచ్చేది. మిరప, పత్తి, చీనీ, టమోటో, పొగాకు.. ఇలా ఏ పంట తీసుకున్నా ఇవాళ రైతులకు ధరలు రావడం లేదు. రైతుల బతుకు దళారీల పాలవుతోందని, మీ ప్రభుత్వంలో దళారీలు ఈ విధానం ద్వారా బ్రోకర్లు బాగుపడుతున్నారు

తప్ప రైతుకి ఏమి ఉపయోగం లేదని పేర్కొన్నారు. ఈరోజు ఎక్కడ చూసిన తమ పార్టీ కార్యకర్తలపై దాడులు విపరీతంగా పెరిగాయని, చట్టాలను ఉల్లంగించి పోలీసులే నడిరోడ్డుపై థర్డ్ డిగ్రీ ఉపయోగించారని, దాడులన్నిటికీ రెడ్డబుక్ అంటూ రెచ్చిపోతున్నారని, అధికారం ఎప్పుడు ఎవరికీ శాశ్వతం కాదని తమకు కూడా ఒక రోజు వస్తదని దీనికి వడ్డీతో సహా చెల్లి స్తాము అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, జడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# జూన్ 7న యోగా కార్యక్రమ నేపథ్యంలో ట్రాఫిక్ నిలుపుదల



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జూన్ 7న కాకినాడ 2వ టౌన్ పోలీస్ స్టేషన్ సెంటర్ నుంచి మెయిన్ రోడ్డు ఒక కిలోమీటర్ టైటాన్ షోరూం వరకు 5 వేల మంది ఉపాధ్యాయులతో ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించనున్నందున ఈ నెల ఆరో తేదీ శుక్రవారం రాత్రి 8.00 గంటల నుండి 7వ తేదీ ఉదయం 10.00 గంటల వరకు మెయిన్ రోడ్డు ట్రాఫిక్ ను నిలుపుదల చేయడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. యోగాంధ్ర–2025 కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 7న 5 వేల మంది ఉపాధ్యాయులతో కాకినాడ 2 టౌన్ పోలీస్ స్టేషన్ సెంటర్ నుంచి మెయిన్ రోడ్డు టైటాన్ షోరూం వరకు ఒక కిలో మీటర్ మేర ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించ నున్నందున ఈ నెల ఆరో తేదీ శుక్రవారం రాత్రి 8.00 గంటల నుండి 7వ తేదీ ఉదయం 10.00 గంటల వరకు మెయిన్ రోడ్డు ట్రాఫిక్ ను నిలుపుదల చేయడం , ప్రత్యామ్నాయ రోడ్లలో వాహనాలను మళ్లించడంపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులకు, దుకాణాల యజమానులకు ముందుగానే సమాచారం అందించాలన్నారు. సాధారణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని పోలీస్ శాఖను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదేశించారు.

జిల్లా ప్రజలకు ఆరోగ్యవంత మైన జీవనశైలి పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 7,శనివారం ఉదయం 6.30 గంటల నుంచి 9.00గంటల ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ యోగా కార్యక్రమం కాకినాడ మెయిన్ రోడ్డు 2వ టౌన్ పోలీస్ స్టేషన్ సెంటర్ నుంచి మెయిన్ రోడ్డు టైటాన్ షోరూం వరకు ఒక కిలో మీటర్ మేర 5 వేల మందితో ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా యోగాంధ్ర 2025 కార్యక్రమం ఈనెల 7వ తేదీన సూర్య కళామందిర్‌లో 200 మందితో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్‌లో 300 మందితో యోగాంధ్ర 2025 కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు సులభంగా చేయగల యోగా ఆసనాలు, శ్వాస పద్ధతులను నేర్పిస్తారన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ముందస్తుగా ఏర్పాటు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## పారిశుధ్య మెరుగుదలకు
# ప్రణాళికాబద్ధంగా కృషి





**కాకినాడ,మేజర్‌న్యూస్:** కాకినాడ నగరంలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు ప్రణాళికబద్దంగా కృషి చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. బుధవారం కాకినాడ సిటీ సాంబమూర్తినగర్, రెవెన్యూ కాలనీలో ఉన్న ప్రధాన డ్రైన్ లను ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పరిశీలించారు. డ్రైన్ లలో నీరు పారకుండా అడ్డుగా ఉన్న చెత్తను, శుభ్రం చేసేందుకు వీలుగా లేని ప్రాంతాలను పరిశీలించి వాటి సమస్యను పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ కాకినాడ నగరంలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు ప్రణాళికబద్దంగా కృషి చేయడం జరుగుతుందని, రానున్న వర్షాకాలం నేపథ్యంలో ముంపు ప్రాంతాలపై ఎటువంటి ప్రభావం పడకుండా ఉండేందుకు డ్రైన్‌లలో పూడిక తీయడం జరుగుతుందని తెలిపారు. గతంలో తమప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనగరంలో ప్రధానడ్రైన్‌లను నిర్మించడం జరిగిందని, కానిగత ప్రభుత్వంలో వాటి నిర్వాహన చేయకపోవడం వలన ఎక్కడి అక్కడే ఉండిపోయి డ్రైన్ లలో నీరు పారకపోవడం నగరంలోని పలు వార్డులు నీటమునగడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం రానున్న నేపథ్యంలో వర్షాలు పడేలోపు డ్రైన్ లలో పూడికతీతలు పూర్తయ్యేవిధంగా ఆదేశాలు జారీచేయడం జరుగుతుందని, ప్రభుత్వం, అధికారులు చేస్తున్న కృషి కి ప్రజలు కూడా తొడ్పాటు అందించి బాధ్యతతో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కాకినాడ నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ వమ్మి బాలాజీ, తెలుగుదేశం పార్టీ కాకినాడ నగర ప్రధాన కార్యదర్శి తుమ్మల రమేష్, గాది శివరామకృష్ణ, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పృధ్వీచరణ్, ఈ.ఈ. మచ్చారావు, డి.ఈ లక్ష్మీనారాయణ, సానిటరీ ఇన్స్పెక్టర్ రాంబాబు, కూటమి పార్టీల నాయకులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ నాస్‌డాక్‌లో ప్రవేశం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** భారతదేశ వైద్య సాంకేతికతను ప్రపంచ పటంలో నూతన శిఖరానికి చేరుస్తూ దేశీయంగా అభివృద్ధి చేసిన ఎస్ఎస్ఐ మంత్ర సర్జికల్ రోబోటిక్ సిస్టమ్ రూపొందించిన ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ న్యూయార్క్ నగరంలోని నాస్‌డాక్‌లో ఓపెనింగ్ బెల్ మోగించింది. ఈ కంపెనీ షేర్లు నాస్‌డాక్‌లో 'ఎస్ఎస్ఐఐ' గుర్తుతో నమోదు అయ్యాయి. ఈ సందర్భంగా ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్, సీఈఓ డాక్టర్ సుధీర్ శ్రీవాస్తవ మాట్లాడుతూ ఇది భారతదేశానికి ఒక గర్వకారణం అన్నారు. అత్యాధునిక వైద్య సాంకేతికతల అభివృద్ధిలో భారత్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. భారత మూలాలకు ఆరోగ్య పరిరక్షణ పరిష్కారాలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని దీనితో స్పష్టమవుతుందని చెప్పారు. మా క్లినికల్‌గా నిర్ధారిత, పేటెంట్ పొందిన ఎస్ఎస్ఐ మంత్ర సర్జికల్ రోబోటిక్ సిస్టమ్ ద్వారా గణనీయమైన పురోగతిని సాధించామని తెలిపారు. ఈ సిస్టమ్‌ను భారతదేశంలోని 75ప్రాంతాల్లోఉన్న80 ఆసుపత్రుల్లో ఏర్పాటు చేశామన్నారు. ఇటీవల కాలంలో నేపాల్, ఈక్వెడార్, గ్వాటెమాలా, ఫిలిప్పైన్స్, ఇండోనేషియా, శ్రీలంక, కొలంబియా, ఉక్రెయిన్ దేశాలకు విస్తరించామని పేర్కొన్నారు.